# అనంత ఫలితాలనిచ్చే – శ్రావణ సోమ వార శివ వ్రతం

పిలిచినంతనే వెంటనే పలికే వారు ఎవరు? భోలే నాద్ శంకర్ భగవాన్. శ్రావణ మాసంలో సూర్యోదయ తోలి కిరణాలు భూమాతను స్పర్శించక ముందే యావత్ భారత దేశం లోని అన్ని శివాలయములలో, సోమ వారం నాడు శివాలయాల ముందు జన సముద్రమునకు అంతు ఉండదు. ఎందుకంటే, శ్రావణ సోమవార సుప్రభాత, శివ రుద్రాభిషేకము పాపాలను కాల్చి వేసి దుఖాలు, కష్టాల నుండి విమోచనము ప్రసాదించి, విశేషముగా శుభ ఫలితాలను అనుగ్రహిస్తుంది.

ప్రతి శివాలము లోనూ ప్రతి ఉదయం మరియు ప్రతి ప్రదోషం (సాయంకాలంలోను) శివ రుద్రాభిషేకములు, బిల్వార్చనలు జరుగుతుంటాయి. శివాలయం లేని గ్రామం లో ఉండరాదు అని ఒక సూక్తి ఉంది. ఎందుకనగా, ఎక్కడ రుద్రాభిషేకం జరుగునో ఆ గ్రామం, ప్రదేశంలో సంపద, శాంతి సమృది గా ఉంటాయి. ఇక శివాలయం లేనిచో, అది శూన్య ప్రదేశంతో సమానం. మానవ కళ్యాణానికి మంగళాలు ఎలా ప్రాప్తిస్తాయి?? "శివ" అంటేనే సకల శుభ మంగళములు ప్రసాదించు స్వామి అని అర్ధము.

చిదంబరం. అరుణాచలం, కాశీ ఇలాంటి ఆలయాలలో 6 కాలాలలో అనగా (షట్ కాల పూజ జరుగుతుంది). శ్రావణ సోమ వారాలు ఉదయం ఉపవశించి, ప్రాతః కాల అభిషేకం చెసుకోవాలి.

## శివారాధనలు ఎన్ని విధములు:

1. నిత్య శివ పూజ: దీనిని నిత్యమూ శివ రాత్రే అంటారు. శ్రద్ధాళువులు ప్రతి నిత్యం శివారాధన, రుద్రాభిషేకం స్వామి వారికి బిల్వార్చన చేసి, నైవేద్యం సమర్పించకుండా పచ్చి గంగ సైతం ముట్టుకోజాలరు. ఇది సర్వ శుభ పరంపరలు ఇస్తుంది.
2. పక్ష శివ పూజ: 15 రోజుల కొకసారి వచ్చే అమావాస్యం, పౌర్ణమి తిధులలో ఆచరించు ప్రత్యేక శ్రీ శివ అమావాస్య పూజ, శ్రీ శివ శక్తి పూర్ణిమ. ఇది చాలా విశేషముగా ఉపవసించి, నిర్మల అంతః కరణంతో స్వామిని పరమ శ్రద్ధాళువులై ఆరాధిస్తారు. కోట్లాది పాపాలు నశింప చేస్తుంది. అమావాస్య శివరాత్రి యే మాస శివ రాత్రి. ఆ ఘూడాందకారపు అమావాస్య నిశి రాత్రి లో సైతం ఈ నాటి పూజ మీ మనస్సును మనిషి సంకల్పాన్ని, అహం ను రహితం (తొలగించి) చేసి 'యోగి'గా నిజమైన ఉత్తమ భక్తుడుగా శుద్ధాంతరంగుడైన యోగి గా చేస్తుందిఅమావాస్య నాటి శివ పూజ.
3. శివ రాత్రి: సం||లో ఒక రోజు వచ్చే రాత్రి, మాఘ మాఘ మాసంలో వచ్చే కృష్ణ చతుర్దశి. ఇది మహా మహా పర్వ దినం. స్వామి భక్తులు కోరినది కాదనక ప్రసాదించే అపూర్వ ప్రధాన దినం మహా శివ రాత్రి. మోక్షమే అడిగినా కాదనక అనుగ్రహించే రాత్రి శ్రీ శివ మహా రాత్రి.

## 4. శ్రావణ మాసపు సోమ వారాలు – యోగ శివ రాత్రి

యోగులు, తపోధనులు, తమ తపో మహిమతో ఈ నెలంతా ప్రతి దినము, శివా రాధన అభిషేకం చేస్తారు. ఇది సాదారణ వ్యక్తులకు సాధ్యము కాదు. శ్రావణ సోమవారాలలో శివాభిషేకం వలన జన్మ జన్మల అష్ట దారిద్ర బాధలు నశించి పోతాయి. ప్రతి శివాలయంలోనూ శంకర్ భగవాన్ లింగాకారం లోనే దర్శనమిస్తారు.

శ్లో|| “లింగం” శివ మితి జ్ఞేయం “పీటం శక్తి రుదా హృతమ్” శ్రీ లింగ పురాణంలో చెప్పబడినది.

1. పానవట్టం దాని క్రింది వేదిక – పరాశక్తి జనని.
2. పై భాగం – ఈశ్వరునిగా ఆరాధింపబడే శివ లింగం. శివ శక్త్యాత్మకం శ్రీ రామాయణ కాలం కన్నా ఎంతో ముందుగా అనాదిగా శివశక్త్యాత్మక ఆరాధనలు భారత దేశంలో జరుగుతున్నందున “శైవము” బహు ప్రాచీనమైనదిగా భావించబడుతున్నది. మోక్ష ప్రదాత, విశ్వ విరాట్ స్వరూపము ఈశ్వరునిది. మోక్ష ప్రదాయిని విశ్వ చైతన్య పరాశక్తి ఈశ్వరి ఆ పరమేశ్వరి. ఇద్దరు కాదు, వారు సదా ఒక్కరై ఉంటారు.

“చిత్త శుద్ధి లేనిచో ఆత్మ దర్శన భాగ్యం కలుగదని, వేద వాక్యం. కానీ శ్రావణ సోమవారాలే కాకుండా ఈ శ్రావణ మాసమంతా శివ రుద్రాభిషేకం

చేసుకొనుట వలన, అత్యంత పవిత్రత, చిత్త శుద్ధి కలుగుతుంది. చిత్త శుద్ధి కలిగినచో ఆత్మ దర్శన భాగ్యం సులభ తరమవుతుంది.

ఈ సం|| బహు కష్ట కాలంగ ఉన్నందున, ఈ శ్రావణ మాసమంతా ప్రాతః కాలంలో పంచముఖ మరకత లింగ శ్రీ అరుణాచలేశ్వరునికి శ్రావణ మాసంలో త్రికాల అర్చన, ప్రాతః కాలం, సంధ్యా కాలం, ఈ సం|| మద్యాహ్న కాలంలో సైతం, గంగా జలాలు, 7 నదీమ తల్లులు 1. గంగ 2. యమున 3. గోదావరి 4. సరస్వతి 5. నర్మద 6. సింధు 7. కావేరీ నదీ జలాలలో, ముఖ్యంగా, గంగా జలాలతో అపూర్వ రుద్రాభిషేకం జరుగనున్నది. కాశీ విస్వనాధులు, విశ్వేశ్వరులు, విశ్వ రూపులు, అరుణాచలం లింగ రూపంలో భూమిపై వెలిశారు.

విశ్వమందలి ప్రతి అణువులో, పరమాణువులో ఆ ఈశ్వరులు నిండి ఉన్నారు. ఈ సమస్త సృష్టి ఆయన గృహం. ఆయన గృహిణి, పరాశక్తి జగదంబ, దయాంతరంగిణి; అమ్మ అనగానే కాపాడునది. బిడ్డలు ఈ లోకంలో, ఆ జగదంబను మరిచి పొయినా, తాను మాత్రం వారిని విడువనిది తల్లి. నిజానికి తల్లిని ఏది కోరాలో వేదమే చెప్పింది.

1. నీ పాద కమల సేవయు

2. నీ పాదార్చకుల తోటి నెయ్యము

3. నితాంత అపార భూత దయ

ఇవి అనుగ్రహించమని ప్రార్ధన చేస్తారు జగన్మాతను. నిజానికి మానవులు, దైవాన్ని కోరాల్సినది, ఇంత కన్నా విశిష్టమైనవి మరి ఏమియు లేవు. ఈ ప్రార్ధన ఇహ లోకానికీ, పర లోకానికీ సాధనయైన మహత్వపూర్ణమైన గొప్ప ఆకాంక్ష.

సుందర సుప్రభాతములో, మంగళ వాద్య ధ్వనులలో శ్రీ పెనుశిల సాంద్రారణ్యాలలో లక్షలాది పక్షుల కిల కిల రావాలతో వాయువు శ్రీ స్వామి వారికై చల్లగా వీస్తూ వింజామరలు వీస్తుంటుంది. ఈ గాలిలో గాంధర్వ గానం, వేదం ఉన్నది. ఈ సర్వ జగత్తు పరమేశ్వరునిది. ఇక్కడున్న సర్వమూ ఈశ్వరునిదే. ఆ భగవానుని స్వరూపమే, ఈశ్వరుని శక్తియే కనుక, ఈ సర్వమూ, పరమేశ్వరుని మయముగా భావించి, చెడు కార్యాలు ఎవరూ చేయకుండా, రాగ ద్వేషాలకు తావివ్వకుండా, అహంకార గర్వాలు విడచి మనమందరం వినయ విధేయతలతో, మనమందరం దైవం ఒడిలోనే ఉన్నామన్న భావాన్ని, దృడంగా, హృదయంలో నిలుపుకొని, ఈ లోకంలో సంచరించాలి. అపుడే "సర్వం, ఈశ్వర మయం జగత్" అన్న ఆర్ష సిద్ధాంతం, ఆచరణ సాధ్యం అవుతుంది.

శ్రావణంలో, అరుణాచల పావన మూర్తిని శరణాగతులు కండి. శ్రీ స్వామి వారి శ్రీ పాదాలను ఆశ్రయించండి. శివ శక్తి తత్వము ను అర్ధము చేసికొని ఆనందించండి.

శ్లో|| "నమే భక్తః ప్రణశ్యతి"

అర్ధం: నన్ను నమ్మిన భక్తుడు, ఎన్నటికీ నశించడుఅని అర్ధము. శ్రీ అరుణాచాలేశ్వరుని ఈ నెల రొజులూ మీ మీ ప్రదేశాలలో మౌనం, ధ్యానం, శాఖాహారము తీసుకోవటం, సత్యముగా మాట్లాడటము చేసి ఈ శ్రావణ మాసం అభిషేకాలు, యజ్ఞ్యాలలో పాల్గొని భక్త మహాశయులు ఈ అద్భుత అవకాశం సద్వినియోగం చేసికొని, ప్రతి రాత్రిని యోగ రాత్రిగా చేసుకొందురు గాక.

సాక్షాత్తు విష్ణు మూర్తి జన్మ నక్షత్రమైన, శ్రవణం, సమీపమున చంద్రుడు సంచరించు మాసం కనుక ఇది శ్రావణ మాసం అని కీర్తించబడినది. ఆధ్యాత్మికంగా, సాంఘికముగా ఈ మాసము చాలా ప్రాధాన్యత సంతరించుకొన్నది. పురుషులు, మహిళలందరూ కలసి మెలసి ఈ మాసమంతా శ్రీ మహాలక్ష్మి దేవిని బహు నిష్టతో కోలుచుకుంటారు. నూతన వస్త్రాలు ధరించి, చేతుల నిండా గాజులు ధరించి, నుదుట కుంకుమ, తిలకము సూర్య బింబం వలె ప్రకాశిస్తుండగ, శ్రీ లక్ష్మీ దేవి దీక్షలో ఉన్న మహిళా మణులు, సాక్షాత్ శ్రీ మహా లక్ష్మి స్వరూపులుగ గోచరిస్తారు. ఇంట్లో కలతలు లేకుండా సాన్నిహిత్యంతో కలసి మెలసి ఎకాగ్రమైన మనస్సుతో పవిత్రమైన అంతరంగంతో కుటుంబంలో అందరిని ఎకీకృతము చేయు చక్కని జీవన సరళికిది గొప్ప సోపానము.

ఈ నెల రోజులు, గృహాలు అత్యంత పవిత్రముగా, శుభ ప్రదంగా పై పేర్కొన్న అనేక పూజలతో శ్రీ మహా లక్ష్మి దేవి కలశము & పూజలతో వైకుంటం వలె అత్యంత శోభాయమానంగా అలంకరింపబడి శ్రీ లక్ష్మి నారాయణుల చేత శోభిల్లుతుంటాయి.

ఈ శ్రావణ మాసమంతయు "వ్రతముల నెల" కనుక ఒక్క పూట భోజనము చేయుదురు. ప్రతి దినము వేకువ  జామున సుస్నాతులై, భక్తి శ్రద్ధలతో శ్రీ మహా లక్ష్మీ దేవి ని అర్చించుచూ ఉన్నవారికి సర్వ భాగ్యములు కలుగును. కనుక, ఎందరో మహిళలు పై విధముగ, 40 రోజుల మండల దీక్షలో శ్రావణ మాసమును శ్రీ లక్ష్మీ నారాయణులను అర్చించుచూ తమ భక్తి తో దైవమును  ఆరాధించుదురు. ప్రతి నిత్యం శ్రీ లక్ష్మీ దేవి ప్రీతి కోసం ముంగిళ్ళ లో అందాల రంగ వల్లులు (రంగోలి) సిద్దం చేయుదురు. శ్రావణ మాసంలో విష్ణు ఆరాధన, సోమ వారాలు శివారాధన విశేష ఫలములు ప్రసాదించును. అలాంటి విశిష్టమైన శ్రావణ మాసమున ఈ నెల అంతా ఈ పూజలలో పాల్గొనుటకు ఎన్నో జన్మల పుణ్యము కావాలి. శ్రీ మహా లక్ష్మీ దేవి పూజలలో పాల్గొని భక్త మహాశయులందరూ తమ జన్మలు ధన్యము ఒనరించుకొందురు గాక.

# శివాభిషేకాల కార్యక్రమము

1. శ్రావణ మాసం – 21 వ జూలై నుండి ఆగస్ట్ 19 వ తేది వరకు – 30 రోజులు ప్రతి దినము 3 సార్లు శ్రీ రుద్రాభిషేకములు ఉండును. భక్తులు 30 రోజులూ సంకల్పం చేసుకొనవచ్చును.
2. 4 శ్రావణ సోమవారాలు

   1 అమావాస్య

   1 పూర్ణిమ – శ్రావణ పూర్ణిమ ప్రత్యేక అభిషేకం సంకల్పం చేసుకొనవచ్చును.
3. శ్రావణ పూర్ణిమ విశేషముగా, శ్రీ మహా లక్ష్మీ హోమం, శ్రీ మన్నారాయణ హోమం, శ్రీ కృష్ణ మూల మంత్ర హోమం ఉండును.
4. శ్రావణ పూర్ణిమ నాడు వైభవోపేతమైన చండీ హోమము జరుగబోవుచున్నది. ఈ దినం ఉదయం అభిషేకం, మధ్యాహ్నం హోమం, మరియు సాయంకాలం శ్రీ అరుణాచల శివ రుద్రాభిషేకములు వేదోక్త రీతిలో శాస్త్రోక్తముగా జరుగును.